

## యాంటోజ్ బస్!

ఫ్రాన్స్‌లో ఒక ఆటో మొబైల్ ఇంజనీర్ టాంక్ ఆకారంలో ఒక బస్సును నిర్మించి ప్రపంచాన్ని విస్మయంతో ముంచెత్తాడు. దీనిపేరు 'యాంటోజ్', దీనిపొడవు 8 మీటర్లు, వెడల్పు 2.4 మీటర్లు దీనికి రెండు పెట్రోల్ టాంకులు అమర్చారు. వీటిలో 360 లీటర్ల పెట్రోలు నింపవచ్చు. ఇది 214 హార్స్‌పవర్ శక్తిగల ఇంజనుతో నడపబడుతుంది. ఒకసారి నింపిన పెట్రోలుతో ఇది 1500 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.

ఈ బస్‌ను మిట్టలు, గుట్టలు, పర్వతాలు, లోయలు, ఇసుక మైదానాలు, అడవులు— అన్ని ప్రదేశాల్లోనూ తేలిగ్గా నడపవచ్చు.

1.7లోతుగల నదిని కూడా తేలిగ్గా దాటించవచ్చు.

దీనిలోపలి భాగం ఒక విమానంలాగా అమర్చబడింది. సౌండ్ ప్రూఫ్, ఎయిర్ టైట్‌గా నిర్మింపబడింది. అంతేకాకుండా ఇందులో వంటగది, భాత్‌రూం, స్టీరియో, వీడియో, మొబైల్ టెలిఫోను సౌకర్యాలు కూడా ఉన్నాయి. 240 లీటర్లు పట్టే తాగే నీటి టాంకు కూడా ఉంది. ఇందులో 16 మంది హాయిగా ప్రయాణం చెయ్యవచ్చు.

'యాంటోజ్' బస్‌ను మరికొన్ని పరీక్షలకు, ఒత్తిడికి ప్రయత్నాలు చేసి, అవి విజయవంతంకాగానే బహుశః 1992 ఫిబ్రవరి నాటికి పారిశ్రామిక ఉత్పత్తిప్రారంభం అవుతుందని అంచనాలు.

— భమిడిపాటి కృష్ణమూర్తి

# 'భాగ్యనగరం!

## పాలగుమ్మి రామ్మోహనరావు

శాంతయ్య భీమవరంలో 'నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్' రైలెక్కి విజయవాడ వరకూ వచ్చినా అస్థిమితంగానే ఉన్నాడు. జేబులోంచి ఉత్తరం తీసి మరోసారి చదువుకున్నాడు. ఇలా చదవడం ఈ నాలుగు గంటల కాలంలో ఎన్నోసారో.

'పెద్దనాన్నగారికి— రవి నమస్కరించి వ్రాయునది— మా నాన్నగారి ఆరోగ్యం బాగుండలేదు. ఉస్మానియా హాస్పిటల్‌లో చేర్పించాము. మిమ్మల్ని చూడాలని కలవరిస్తున్నారు..'' ఎన్ని సార్లు చదివినా అవే మాటలు.

''హైదరాబాదు చేరేటప్పటికి ఎన్ని గంటలవుతుందంటారు? అన్నాడు ప్రక్కన కూర్చున్న వ్యక్తితో.

''మీకేం ఫరవాలేదు తాతగారు. హైదరాబాద్ రాగానే చెబుతాంగా'' అన్నాడాయన నవ్వుతూ.

''సనత్‌నగర్ వెళ్ళాలంటే ఎక్కడ దిగితే బాగుంటుంది?''

''మీ వాళ్ళెవరూ స్టేషన్‌కు రారా?''

''రావచ్చు ఉత్తరం రాసాను రమ్మని''

''ఏ స్టేషన్‌కు రమ్మని రాసారు?''

''అదే తెలీదండి. నన్నెక్కడ దిగమంటారు?''

''సికింద్రాబాద్‌లో దిగండి అక్కడ్నించి డైరెక్టు బస్సులుంటాయి''

''రాగానే చెప్పండి పుణ్యం ఉంటుంది''

''మీరు నిశ్చింతగా ఉండండి మొదట సికింద్రాబాదే వస్తుంది''

మరో ఇద్దరు ముగ్గురితో ఇదే విషయం ఇలాగే చెప్పాడు శాంతయ్య.

తమ్ముడి మీద ధ్యాసతో మనస్థిమితం లేక రాత్రికి ఫలహారం కూడా ఏం తీసుకోలేదు. విజయవాడలో అందరూ బెర్తులు పరచుకుని పడుకున్నారు. శాంతయ్యకు కూర్చొనే వీలు లేక తప్పనిసరై నడుం వాల్చాడు. రైలు అక్కడ్నుంచి వేగం అందుకుంది. ఆయనకు నిద్ర పట్టడంలేదు. ''ఎలా ఉందో తమ్ముడికి'' అని పైకే అనుకుంటున్నాడు. తమ్ముడు జనార్ధనం, తాము ఎలా పెరిగారు. అన్నీ గుర్తుకొచ్చాయి. ఇద్దరూ కలిషి చదువుకున్నారు, ఆడుకున్నారు. వయసు వచ్చాక ఎవరి సంసారాలు వాళ్ళకు, ఏర్పడి దూరమయ్యారు. ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వచ్చేసాడు జనార్దనం. శాంతయ్య మాత్రం పొలాల్ని చూసుకుంటూ పల్లెటూర్లోనే ఉండిపోయాడు. ఎప్పుడైనా జనార్దనమే వచ్చి వెళ్ళేవాడు. అప్పుడప్పుడు కొడుకును తీసుకొచ్చేవాడు. ఈ మధ్యన ఆ రావడాలు తగ్గాయి. 'జనార్దనానికి ఆరోగ్యం బాగుండలేదు' అని తెలిసాక నిలవలేకపోయాడు శాంతయ్య.

శాంతయ్య తెల్లవార్లు జాగరణతోనే ప్రయాణం చేసాడు. ఉదయం ఆరు గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆగింది రైలు.

గమ్యం చేరుకున్నామన్న సంగతి తోటి ప్రయాణీకులు చెప్పకుండానే శాంతయ్య గ్రహించి బ్యాగ్ తీసుకుని లేచాడు. ప్రయాణీకుల అనుబంధం అక్కడితో అయిపోయింది. శాంతయ్య తన వాళ్ళెవరైనా వస్తారేమోనని ప్లాట్ ఫారంపైన కుర్చీలో కూర్చున్నాడు. కలర్ టీవీలో ప్రకటనలను, ప్లాట్‌ఫారంపై రద్దీని మార్చి మార్చి వింతగా చూసాడాయన. ఎనిమిదయింది. తన కోసం ఎవరూ రాలేదు. ఒక్కడూ వెళ్ళేందుకు నిశ్చయించుకుని స్టేషన్ బయటకు వచ్చాడు. ఆటోలు, కార్లు, బస్సులశబ్దాలతో శాంతయ్య తల తిరిగినట్లయింది. 'ఎవర్నడగాలి అడ్రస్?' అందరూ బి.జి. ఉరుకులు, పరుగులు.

'ఏవండీ బాబు'

'క్యాభాయ్?'

'ఈ అడ్రస్'

'మాలూమ్‌నయ్'

'అంటే ఎక్కడికి?'

'ఉన్‌కోపూఛో'

'ఏవంటారు? బాబూ— ఒక్కసారాగు నాయనా ఈ అడ్రస్ చెప్పవూ?'

'ఏడికి పోవాల్న?'

'మా తమ్ముడు జనార్దనం సనత్‌నగర్లో ఉంటున్నాడు. రిటైరై'

'సనత్‌నగరా? ఛస్ నెంబర్ మె జావో'

శాంతయ్య ఎవరితో మాట్లాడినా అర్థమయి, అర్థం కానట్లుంటోంది. బస్సెక్కి వెళ్ళారి అని తెలుసుకున్నాడు. బస్సులు వస్తున్నాయి జనంతోసుకుంటుటూ ఎక్కుతున్నారు. బస్సులు వెళ్ళిపోతున్నాయి. ఓర్పుగా అడుగుతూనే ఉన్నాడు. పదో నెంబరు బస్సెక్కాలని తెలిసింది. అదెక్కడాగుతుంది? బస్సు మాటెలా ఉన్నా టైం పదయింది.

బస్సొకటొచ్చి ఆగింది. పదిలాగే ఉంది. 'పదో నెంబరా?' అన్నాడు తోసుకెక్కుతున్న జనంతో.

'ఆ ఛలో' అని తోసారు వెనుక నుంచి. జనంతోపుతో బస్సులో పడ్డాడు.

'టికెట్, టికెట్' అంటూ చిటికలు వేస్తున్నాడు కండక్టరు.

'సనత్‌నగరొకటెయ్యి బాబు'

'ఏ నయి చల్తా'

'ఏవంటావు?'

'పోదయ్యా. వేరే బస్సెక్కు. జల్దీ ఉతో'

'ఇప్పుడెలా?'

'అడిగెక్కాల్న. బస్సు కనబడితే ఎక్కేస్తారు. మా దిమాక్ కరాబ్ జేస్తరు. అమీర్ పేట్‌మె ఉతరో. రూపాయి బారాణా లే' అంటూ చిరాగ్గా టికెట్ చించి చేతిలో పెట్టాడు.

శాంతయ్య జేబులోంచి డబ్బులు తియ్యడానికి ప్రయత్నించాడు. వేలు పడలేదు. కండక్టరు మరోసారి చిరాకుపడి ముందుకు వెళ్ళాడు. అతికష్టంమీద పది రూపాయల నోటు బయటకు తీసాడు. కండక్టరు తిరిగొచ్చి నోటు తీసుకున్నాడు.

'మిగిలిన డబ్బులిస్తారా?'

'పైసా కుల్లానై. జర ఠైరో' శాంతయ్యకు అర్థంకాక మారు మాట్లాడలేదు. జనం నిలబడనీయకుండా తోసేస్తున్నారు.

'మీద పడకండయ్యా'అన్నాడు బాధగా.

'ఇది సిటీ బస్సు. కష్టంగుంటే ఆటోలో బోవాల'

కొత్త వాతావరణం, కొత్త మనుషులు. ఇదే తన ఊర్లో అయితే ఎవరైనా ఇలా ప్రవర్తించేవారా? ఊళ్ళోకి ఎవరైనా వస్తే పదిమంది చుట్టు ముట్టి ఎవరింటికి వెళ్ళాలో తెలుసుకుని దారి చూపించేవారు. అవసరమనుకుంటే ఇంటివరకు వచ్చి దిగబెట్టి మరీ వెళ్తారు. ఇక్కడ కనీసం జవాబివ్వడం కూడా కష్టంగా ఉంది.

వెళ్తోంది బస్సు.

దిగేవాళ్ళను దిగనీయకుండానే, ఎక్కేవాళ్ళకోసం ఆగకుండానే, గమ్యస్థానం చేరడమే తన అంతిమ లక్ష్యం అన్నట్లుగా వెళ్తోంది బస్సు.

'అఫ్జల్ గంజ్ ఉతరోజీ'

'అమీర్‌పేట ఎప్పుడొస్తుంది బాబూ?'

'క్యా బుఢా, దిమాక్ కరాబ్ హైజీ. ఆరామ్‌సే సోరహాహై? అమీర్‌పేట్ ఆగే ట్రిప్‌మే ఆతా. ఉతరో' కండక్టరు చేతి విన్యాసాల్ని బట్టి బస్సు దిగాలని ఊహించుకున్నాడు. ఒక కాలు కిందపెట్టగానే బస్సు కదిలిపోయింది. రెండో కాలును బస్సే తోసేసి, శాంతయ్యను కిందపడేసి వెళ్ళిపోయింది.. మెల్లిగా లేచి చుట్టూ చూశాడు.

ఏముంది? మామూలే.

జనం


బస్సులు, కార్లు

ఎవర్నడగాలి? తన గోడు ఎవరితో చెప్పుకోవాలి? గట్టిగా అరవాలనిపించింది. నీరసం వల్ల అది కూడా సాధ్యంకాలేదు. బస్ షెల్టర్లో కాసేపు కూర్చున్నాడు.

'ఏమ్ తాతా, ఎక్కడికెళ్ళాలి?'


ఆ పిలుపుకు ప్రాణం లేచొచ్చింది. చెప్పాడు. 'మా తమ్ముడు జనార్దనం సనత్‌నగర్లో ఉంటాడు బాబు'

(మిగతా 10వ పేజీలో)



12/11/92

* 1890లో లండన్ ఒలింపి యాలోని గ్రాండ్ హాల్ రోలర్ స్కేటింగ్ రింక్‌గానే ప్రారంభ మైంది. అప్పట్లో అదే 65,000 చ.అడుగుల విస్తీర్ణంతో ప్రపంచం లో అతిపెద్దదిగా ఉండేది.



*1958 – 1965 మధ్యకాలా నికి చెందిన మాంచెస్టర్ యునైటె డ్ గోల్‌కీపర్ హ్యారీ గాగ్ కేవలం గొప్ప క్రీడాకారుడు మాత్రమే కా దు, ఒక హీరో కూడా. ఒకసారి ఆయన ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురికావడంతో తాను తప్పించుకుని తన తోటి బాధితుల నూ కాపాడాడాయన.

# ఆదివారం కథ

1/11/9✓

(5వ పేజీ తరువాయి)

'ఇక్కడ్నుంచి బస్సులున్నాయిలే. అడ్ర సుందా?'

'ఉందండి, ఇదిగో ఒంట్లోబాగుండక ఉస్మానియా ఆసుపత్రిలో జేర్పించారట'

'అదే ఉస్మానియా వెళ్తావా?'

'అలాగే బాబు, వెళ్తాను' ఆనందంతో కదిలాడు. ఉస్మానియా చుట్టూ రెండు రౌండ్లు ప్రదక్షిణలయ్యాయి. దేవాలయ ము ఖద్వారం తెలిసినంత తేలికకాదు దీని లోప లిదారి పట్టుకోవడం. ఒక చిన్న తలుపుదగ్గ ర వాచ్‌మాన్, బయట మూలిగే రోగిష్టివా ళ్ళు లోపలికి వెళ్ళొచ్చే తెల్లకోట్ల కుర్రాళ్ళు, అమ్మాయిలు కనపడ్డారు. వాచ్‌మాన్ దగ్గ రకు వెళ్ళాడు.

'లోపలికెళ్ళాలానాయనా'

'చిట్టీ ఉందా?'

'పొరుగూరి నుండి వచ్చాను. ఇక్కడ జనార్దనం అని మా తమ్ముడ్ని జాయిన్ చేసారు'

'బీమారేంది?' అడిగేతీరును బట్టి రో గం అని అర్థమయింది.

'తెలీదు'

'లోపలికి పోయి చూస్తావ్?'

'అవున్నాయనా.

'ఐదియ్యి'

'రూపాయలా?'

'బాజూ చలో' కసురుకున్నాడు వాచ్

అక్కడ అలవాటైన మనుషులు ఏ మాటా లేకుండానే డబ్బులు వాడి చేతిలో పెట్టి లోపలికి వెళ్ళిపోతున్నారు. జేబులోంచి ఐదు రూపాయలు తీసి వాచ్‌మెన్ చేతిలో పెట్టి లోపలికి వెళ్ళాడు. 'ఉస్మానియా లో పల కూడా మహారణ్యమే తల్లి చెయ్యివదిలి దారి తప్పిన పసిబిడ్డలా,

భయంతో ఒదిగి ఒదిగి వార్డులన్నీ తిరిగా డు. కాళ్ళు తెగిన వాళ్ళు, ఒళ్ళుకాలిన వా ళ్ళు, తలలు బద్దలైన వాళ్ళు– సమస్త రోగా ల మధ్య తనతమ్ముడెక్కడో వెదికాడు. దొ రకలేదు. "వాడికి తగ్గిపోయిందేమో, ఇం టికి వెళ్ళిపోయి ఉంటాడు" మనస్సును సమాధానపర్చుకుని తిరిగి బస్‌స్టాప్‌కు వె ళ్ళాడు. ఆకలి దహించేస్తోంటే అరటిపళ్ళు కొని తిన్నాడు 'హైదరాబాద్ అరటిపళ్ళు చాలా రుచిగా ఉంటాయి' అనుకున్నాడు తృప్తిగా. హైదరాబాద్‌ను గురించి ఘనంగా అనుకున్నది మొదటిసారిగా ఆ విషయమే.

సనత్‌నగర్ వెళ్ళే బస్సొచ్చింది. అదే బస్సని నిర్ణయించుకుని ఎక్కేసరికి నిండిపో యింది.

సీట్లలో కూర్చున్న వాళ్ళకేసి దేగకళ్ళ తో చూస్తున్నారు వేళ్ళాడేవాళ్ళు, ఎవరు లేస్తారా. సీటు ఆక్రమిద్దాం అని అదో గేంలా నడుస్తోంది. శాంతయ్య నిలబడ్డ చోట సీటులో ఉన్నతను లేవబోయాడు. 'అమ్మ య్య' అనుకున్నాడు. ఒక కుర్రాడు తనకా లు ముందుకు చాపి ఠక్కున వాలిపోయా

సవరించుకుని, జుట్టును సరిచేసుకుని, వెన క్కు జార్లబడి కళ్ళు మూసుకున్నాడు.

శాంతయ్య నిలబడలేకపోతున్నాడు.

'అబ్బాయ్ కొంచెం చోటిస్తావా!"

అబ్బాయి సీరియస్‌గా చూసి కొద్దిగా జరి గాడు. 'చాలునాయినా' అంటూ ఒకపక్క కి ఆని కూర్చున్నాడు.

"నువ్వు సనత్‌నగర్ దాకా వస్తావా?'

'ఆ'

'నేనూ అక్కడికే' అబ్బాయి జవాబివ్వ లేదు. నాంపల్లి దగ్గర కొచ్చి బస్సాగింది. కదల్లేదు. అసెంబ్లీ ముందు ఇటుకలు త యారు చేసే కార్మికుల ఘెరావ్ ఉందిట. పోలీసు గుర్రాలు పరుగెడుతున్నాయి. రో డ్డుపై టియర్‌గాస్ మేఘాలు నిండాయి. లాఠీలు, తూటాల చప్పుళ్ళు. బస్సులో జనం మధ్య భయం చోటు చేసుకుంది.

మరో గంటకు నిర్మానుష్యం. అంతా ప్రశాంతం. బస్సు కదిలింది. వర్షాన్ని విది లించుకుని తేలికపడ్డ ఆకాశంలా ఉంది నగ రం.

బస్సు సనత్‌నగర్ దగ్గరకు వచ్చేసింది. అబ్బాయి సీట్లోంచి లేచాడు.

'వచ్చేసిందా?' అన్నాడు శాంతయ్య

'వచ్చేసింది'

'కొంచెం ఈ అడ్రస్ నీకు తెలుసేమో చూడు బాబు' కాగితం ఇచ్చాడు. అబ్బాయి చూడబోయాడు. కాగితం చూసే టైం లోనే బయటకు చూసాడు. స్టాప్‌కు దగ్గర య్యింది బస్సు.

తిరిగి శాంతయ్య చేతిలోనే పెట్టి గుమ్మంద గ్గరకు దూసుకుపోయాడు అబ్బాయి.

అందర్నీ తప్పించుకుని అతిక ష్టం మీద కిందకు దిగాడు.

సాయంత్రం నాలుగయింది. 'హమ్మ య్య వచ్చేసినట్టే' అనుకున్నాడు.

అనుకుంటే అయిపోయిందా?

"3 / 45 / A –125 నెంబరు ఇల్లెక్కడో చెబుతారా?

'తెలీదండి"

'ఆ వీధిలో అడగండి'

'ఇక్కడలేదు'

'డోర్ నెంబరు చూసుకోవయ్యా'

రాత్రి తొమ్మిదయింది

ప్రయత్నం ఫలించింది.

శాంతయ్య తలుపు తట్టాడు.

తలుపుతెరుచుకుంది.

"A –125 ఇదేనాండి?"

"అవును. మీరు?"

శాంతయ్యకూడా గుర్తు పట్టాడు. ఆ అబ్బాయే. బస్సులో చోటిచ్చిన అబ్బాయి. అతను కూడా తెల్లబోయాడు.

'ఎవరుకావాలి?'

'జనార్దనం ఇల్లు'

'ఇదే– మీరు?!'

వాడికి అన్నయ్యనవుతాను.

సిగ్గుతో తలవంచుకున్నాడు మనవడు.